# వాతావరణ మార్పులపై పరిశోధనలు

## రుతుపవనాలపై జాతీయ సదస్సులో డాక్టర్ శైలేష్ నాయక్ వెల్లడి

సాక్షి, హైదరాబాద్: వ్యవసాయ, ఆర్థిక రంగాలపై దుష్ప్రభావం చూపగల వాతావరణ మార్పులను క్షుణ్ణంగా అర్థం చేసుకునేందుకు బహుముఖ పరిశోధనలు చేపట్టామని, ఇందులో భాగంగా ధ్రువ ప్రాంతాల అధ్యయనానికి 2015లో ఫ్రాన్స్‌తో కలిసి ఓ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నామని కేంద్ర ఎర్త్ సైన్సెస్ శాఖ కార్యదర్శి డాక్టర్ శైలేష్ నాయక్ తెలిపారు. హైదరాబాద్‌లోని భారత సముద్ర సమాచార సేవల కేంద్రం(ఇన్‌కాయిస్)లో 'సైన్స్ ఆఫ్ క్లైమేట్ చేంజ్: ఇండియన్ ఓషన్ అండ్ మాన్‌సూన్' అన్న అంశంపై సోమవారం ప్రారంభమైన 2 రోజుల జాతీయ సదస్సులో ఆయన మాట్లాడారు.వాతావరణ మార్పులపై పరిశోధనలు చేపట్టేందుకు విద్యార్థులు అంతగా ఆసక్తి చూపకపోవడం దురదృష్టకరమని ఇస్రో మాజీ చైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్ మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు.